# పదవికి వన్నెతెచ్చేలా పని చేయాలి

- స్థానిక సంస్థల ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్మన్‌గా కోనేరు కృష్ణారావు బాధ్యతల స్వీకరణ



ఆసిఫాబాద్ : మాట్లాడుతున్న స్థానిక సంస్థల ఉమ్మడిజిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్

ఆసిఫాబాద్,డిసెంబర్14: పదవికి వన్నె తెచ్చేలా పని చేయాలని స్థానిక సంస్థల ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. గురువారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్‌గా కోనేరు కృష్ణరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ స్థానిక సంస్థలకు వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వెనుకబడిన జిల్లాలో అవసరమైన నిధులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. విద్యా,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ, జడ్పీ చైర్‌పర్సన్‌గా కొనసాగిన కోవలక్ష్మి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో జడ్పీ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారని, వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న కోనేరు కృష్ణారావుకు నిబంధల ప్రకారం కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా అవకాశం వచ్చిందన్నారు. జడ్పీటీసీల అందరి తరుపున,జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ, తన తోటి మిత్రులైన జడ్పీటీసీలందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజలకు సేవలందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు కృష్ణారావు కు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే కలెక్టర్ హేమంత్ సహదేవరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు కోవ ఆరుణ, అజయ్, సంతోష్,రామారావు,దుర్పాదాబాయి, చంద్రశేఖర్, సవిత, ఎంపీపీలు మల్లికార్జున్‌యాదవ్, విశ్వనాథ్, సౌందర్య, విమల, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్‌హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గాదవేణి మల్లేశ్, చిలువేరు వెంకటేశ్వర్లు, గంధం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్,నాయకులు మార్సుకోల సరస్వతి, ప్రహ్లాద్, దిపక్‌ముండే, తారిక్, జీవన్, నిసార్,రాజేశ్వర్, కార్తిక్, శైలేందర్, సాయిశ్రవాణ్, శంకర్,సాలం,వెంకన్న,గోపాల్,అమర్,ఆహ్మద్,కలాం,తన్వీర్,నజీర్,జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయరాజ్‌శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గోలేటిలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం

రెబ్బెన, డిసెంబర్ 14: గోలేటిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కులను బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజర్టీతో విజయం సాధించిన తర్వాత మొదటిసారి గోలేటి గ్రామానికి రావడంతో సన్మానం చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

వాంకిడి,డిసెంబర్ 14: ఈ నెల 18,19వ తేదీల్లో మండలంలోని జైత్‌పూర్‌లో నిర్వహించనున్న పులాజీ బాబా 9వ ధ్యానకేంద్ర వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ధ్యాన కేంద్ర కమిటీ సభ్యులతో కలిసి జడ్పీటీసీ వార్షికోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు

## సాహిత్య కళోత్సవాలకు ఆహ్వానం

దహెగాం,డిసెంబర్14 : ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాల్లో పాల్గొనేందుకు దహెగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు నోముల చంద్రశేఖర్‌కు ఆహ్వానం అందింది. ఈ నెల 16,17వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా తాడెపల్లిలో తెలుగు సాహిత్య ఉత్సవాలు జరుగునున్నాయి. 30 గంటల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆయన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

## పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ ,డిసెంబర్ 14 : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతతో పాస్ కావాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఆర్ రమాదేవి అన్నారు. సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అమలు చేస్తున్న పదో తరగతి వంద రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ పేపర్లను గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మూల్యాంకన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రాండ్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల స్థాయిని నిర్ధారించి వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రత్యేక సమయసారణిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎసీఎంవో ఉద్దవ్ ,ఏటీడీవో క్షేత్రయ్య,జీసీడీవో శకుంతల,డీఎస్‌వో మీనారెడ్డి ఉన్నారు.

## అక్రమాలకు పాల్పడితే చర్యలు



లింగాపూర్: ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో మాట్లాడుతున్న డీఆర్డీవో సురేందర్

లింగాపూర్,డిసెంబర్ 14: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్డీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బందిని హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వైస్ ఎంపీపీ అడె ఆత్మరాం అధ్యక్షతన అధికారులు మూడో విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదికను గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో మట్టికట్టలు,నీటి నిల్వ కుంటలు, మట్టి, సీసీ రోడ్లు, ప్రభుత్వ భూముల చదును,ఊట కుంటలు,రాళ్లకట్టలు,సరిహద్దు కందకాలు తదితర పనుల కోసం రూ. 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ. 3కోట్ల 40 లక్షలు ఖర్చు చేశారన్నారు. ఆయా పనుల్లో కొన్ని ఉపయోగకరంగా లేకపోవడం,విదుల్లో నిర్లక్ష్యం,సిబ్బంది తప్పిదాల వల్ల రూ.2 లక్షల 37వేల 768 రికవరికీ ఆదేశించారు. తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు తీవ్రంగా హెచ్చరించడమే కాకుండా 18 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గ్రామాల వారీగా డీఆర్‌పీలు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో ప్రసాద్, విజిలెన్స్ అధికారి కృష్ణమూర్తి,ఏపీవో రామకృష్ణ,అంబుడ్స్‌మెన్ సాయిశ్రీ,మోతిపటార్,కొత్తపల్లి సర్పంచ్‌లు పద్మ,లక్ష్మి,ఎల్లాపటార్ ఎంపీటీసీ సలాం శేఖర్, ఈజీఎస్, ఎంపీడీవో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కౌటాల, డిసెంబర్ 14: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గురుపేట( హెడ్‌క్వార్టర్ కౌటాల) వారి ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి కౌటాల, చింతలమానెపల్లి మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య తెలిపారు. ఉదయం 10.30 గంటలకు చింతలమానెపల్లి మండలం పాత దుబ్బగూడ, 11గంటలకు రవీంద్రనగర్, 11.30 గంటలకు కౌటాల మండల కేంద్రంలో, 12.15 గంటలకు కుంబారి, 12.45గంటలకు వీరవెల్లిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కౌటాల, చింతలమానెపల్లి మండలాల్లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు పీఏసీఎస్ సీఈవో రాజేశ్ ఉన్నారు..

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ



చింతలమానేపల్లి : బాలాజీ అనుకోడలో రౌతు దేవాజీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

చింతలమానేపల్లి , డిసెంబర్ 14 : మండలంలోని బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రౌతు దేవాజీ తండ్రి రౌతు లస్మయ్య గురువారం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ డుబ్బుల నానయ్య, కోఆప్షన్ సభ్యుడు నాజీమ్ హుస్సేన్, నాయకులు డుబ్బుల వెంకయ్య, డోకె నారాయణ, ఎల్ములే మల్లయ్య, మానేపల్లి ఆశన్న, ఎర్రయ్య, ఆజీమ్ హుస్సేన్, పాలే అంజన్న, డుబ్బుల మురళీ, శ్రీధర్, గురువులు ఉన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

పెంచికల్‌పేట్, డిసెంబర్14: విద్యార్థులు చదువులో రాణించాలని సర్పంచ్ దుర్గం రాజన్న అన్నారు. గురువారం మండలంలోని ఎల్లూరు ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రభుత్వం నుంచి వచ్చిన స్వెటర్స్, టవల్స్‌ను మండల కో ఆప్షన్ సాజిద్‌తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురా వాలని కోరారు. విద్యార్థులకు 200 స్వెటర్స్, 200 టవల్స్‌ను అందజేశారు. చలి తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్వెటర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, వీటీడీఏ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ



కాగజ్‌నగర్ :జడ్పీ చైర్మన్ కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కాగజ్‌నగర్, డిసెంబర్ 14: కాగజ్‌నగర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో గురువారం నూతనంగా నియమితులైన జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ చైర్మన్‌గా ఆసిఫాబాద్‌లో బాధ్యతలు చేపట్టి కాగజ్‌నగర్ వచ్చిన ఆయనకు బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి ఆయన నివాసం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూలమాలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే సక్కు, బీఆర్ఎస్ నాయకులు తదితరలు పాల్గొన్నారు.

- **బెజ్జూర్‌లో..**

బెజ్జూర్, డిసెంబర్ 14 : కుమ్రం భీం జిల్లా కేంద్రంలో జడ్పీ చైర్మన్‌గా గురువారం పదవీ బాధ్యతలు స్వీరించిన కోనేరు కృష్ణారావుకు బెజ్జూర్ జడ్పీటీసీ పంద్రం పుష్పలత ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కుర్సింగ ఓం ప్రకాశ్, మాజీ చైర్మన్ డోకె వెంకన్న, మండల కో-ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు జావీద్ అలీఖాన్, నాహెర్ అలీ, పుల్లూరి సతీశ్ కుమార్, జాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

- **రెబ్బెనలో..**

రెబ్బెన, డిసెంబర్ 14 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోనేరు కృష్ణారావును మర్యాద పూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించినట్లు రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య తెలిపారు. మండలాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు జుమ్మిడి ఆనందరావు ఉన్నారు.

## కార్మికుల కోసం రాజీలేని పోరాటం

రెబ్బెన, డిసెంబర్ 14: సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మిక హక్కుల కోసం హెచ్ఎంఎస్ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. హెచ్ఎంఎస్ ను ఆదరిస్తే కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. హెచ్ఎంఎస్‌లో చేరిన పలువురికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర ఘట్ట య్య, హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పత్తెం రాజబాబు, బ్రాంచి సెక్రటరీ శివరెడ్డి, సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్‌లు ఓజియార్, బోనాల శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఉన్నారు.

- **హక్కులు సాధించింది ఏఐటీయూసీనే**

రెబ్బెన, డిసెంబర్ 14: సింగరేణి కార్మికులకు ఎనలేని హక్కులు సాధించి పెట్టిన చరిత్ర ఏఐటీయూసీ యూనియన్‌ది అని ఆ సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కు సమ్మయ్య పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏఐటీయూసీ యూనియన్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ గోలేటి బ్రాంచి ఇన్‌చార్జి నర్సయ్య, బ్రాంచికార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి తదితరులున్నారు.